కనుల పండువగా దేవీ నవరాత్రులు

నిజాంపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేటలోని దుర్గామాత ఆలయంలో బుధవారం 10వ రోజు ఘనంగా పూజలు జరిగాయి. అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, గ్రామ పెద్దలు మేకల వెంకటేశం, లీడర్ నర్సింహారెడ్డి, ఆయన కుటుంబసభ్యులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వెంకటసత్యనారాయణచార్యులు, అయినవోలు సౌండిల్య ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. సుబ్బారావు దివ్య గానామృతంతో అమ్మ వారి భజన కార్యక్రమం కొనసాగింది. పూజలు, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల వెంకటేష్, స్థానికులు భద్రారెడ్డి, అశోక్, ఇందిర, యాదిలాల్, శ్రీనివాసరావు, చందూ, జగన్ యాదవ్, కొలన్ లక్ష్మారెడ్డి, సురేష్ యాదవ్, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


పూర్ణాహుతిని తీసుకు వెళుతున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, కుటుంబ సభ్యులు, మేకల వెంకటేశం దంపతులు


నిజాంపేట ఎన్టీఆర్ నగర్‌లో జరిగిన పూజల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, ముత్యాలమ్మ కమిటీ సభ్యులు తదితరులు



బతుకమ్మ వేడుకలు

గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సినిమాకు వెళ్లి వచ్చే సరికి ఇల్లు గుల్ల

దుండిగల్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): సినిమాకు వెళ్లి ఇంటికి వచ్చే సరికి దొంగలు ఇల్లు గుల్ల చేశారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌరంపేట కీర్తి హోమ్స్‌లో నివాసముంటున్న కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సినిమాకు వెళ్లారు. దొంగలు ఇంటి తాళం పగులకొట్టి ఇంట్లో ఉన్న 14 తులాలు బంగారం , రూ. 18 వేల నగదు ఎత్తుకెళ్లారు. సినిమా చూసి ఇంటికి వచ్చిన కృష్ణారెడ్డి ఇంటి తాళం పగులకొట్టి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బంగారం, నగదు కనిపించ లేదు. బాధితుడి సమాచారం మేరకు దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. కేసు దర్యాప్తులో ఉంది.


దొంగలు పగలు కొట్టిన కబోర్డు


సమాజానికి సేవ చేసే కార్మికులను బాగా చూసుకున్నప్పుడే బాగుంటుందని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి అన్నారు. జీడిమెట్ల డివిజన్‌లోని కుత్బుల్లాపూర్ గ్రామం కార్పొరేట్ కార్యాలయంలో ఆయన పారిశుధ్య కార్మికులకు దసరా కానుకలను అందజేశారు.

● పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి)

ముగ్గురి అరెస్ట్

చిక్కడపల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించిన నగరవాసిని మోసం చేసిన కేసులో ముగ్గురు సైబర్ నేరగాళ్లను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. మైలార్‌దేవ్‌పల్లికి చెందిన మహ్మద్ జహంగీర్ అహ్మద్(40), గోల్కొండకు చెందిన మహ్మద్ జహంగీర్ ఫహీమి అలి యాస్ ఫరాజ్(27), మహ్మద్ అఫ్రోజ్ (20)లు కమీషన్ తీసుకొని సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చుతున్నారు. బాధితుల ఫిర్యాదుల మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు.

పీఎం కిసాన్ లింక్ పంపి రూ 1.45 లక్షలు దోపిడీ

కొత్తపేట, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): ఎల్‌బీనగర్ పీఎస్ పరిధిలో ఓ వ్యక్తికి పీఎం కిసాన్ లింక్ పంపిన సైబర్ మోసగాళ్లు అతడి బ్యాంకు ఖాత నుంచి రూ.1.45 లక్షలను దోచుకున్నారు. ఎస్‌హెచ్‌ఓ వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మన్సూరాబాద్‌లో ఉండే కొల్లు శ్రీనివాస్‌రెడ్డి ప్రైవేటు ఉద్యోగి. సెప్టెంబరు 29న రాత్రి 11:15 గంటలకు వాట్సాప్‌లో గుర్తుతెలియని నెం. 9848770684 నుంచి పీఎం కిసాన్ లింక్ వచ్చింది. అతడు ఆ లింక్ ఓపెన్ చేయగానే ఆయన తెలంగాణ గ్రామీణ బ్యాంకుఖాతా నుంచి రూ. లక్ష, పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.5 వేలు సైబర్ నేరస్థుల ఖాతాల్లోకి బదిలీ అయ్యాయి. వెంటనే అతడు సైబర్ క్రైమ్ టోల్‌ఫ్రీ నెం. 1930కు ఫిర్యాదు చేశాడు. బుధవారం కూడా అతడి తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతా నుంచి రూ.13 వేలు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఖాతా నుంచి రూ.27 వేలు ఇతర ఖాతాల్లోకి బదిలీ అయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. మొత్తం రూ 1.45 లక్షలు అతడి ఖాతాల నుంచి సైబర్ నేరస్థులు బదిలీ చేసుకున్నారు. బుధవారం అతడు ఎల్‌బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

వయోవృద్ధులను ప్రేమగా చూడాలి

● ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అనుభవం అనేది పుస్తకాల్లో దొరకదని వృద్ధుల సాన్నిహిత్యంలో లభిస్తుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని ప్రసూన నగర్ కమ్యూనిటీ హాల్లో, కుత్బుల్లాపూర్ గ్రామంలోని సినియర్ సిటిజన్స్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. వయోవృద్ధుల నేటి యువతీ యువకులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇంట్లోని వయో వృద్ధులను భారంగా భావించకుండా వారితో ప్రేమగా ఉన్నట్లైతే జీవితంలో ఆటు పోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుంచి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఎస్.నర్సింహారెడ్డి, బల్వంత్‌రెడ్డి, ఆర్ మురళి, సుబ్బారావు, సాగర్‌రెడ్డి, సినియర్ సిటిజన్స్ పాల్గొ న్నారు.

5,763 ఎంపీటీసీ, 566 జెడ్‌పీటీసీ స్థానాల్లో టీపీఆర్‌పీ పోటీ

● ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్



బర్కత్‌పుర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో తొలి విడతగా జరగనున్న ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ(టీపీఆర్‌పీ) అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిలుకర రవికుమార్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాల్లోని 5,763 ఎంపీటీసీలకు, 566 జెడ్‌పీటీసీలకు అభ్యర్థులను నిలబెడుతున్నట్లు ఆయన తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని స్థానాలకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించిందని, రెండో విడత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12,760 సర్పంచ్ స్థానాలకు తమ పార్టీ అభ్యర్థులను నిలబెడుతుందన్నారు. జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించి, అభ్యర్థుల ఎంపిక పూర్తి చేస్తామన్నారు. టికెట్ల కేటాయింపులో యువతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. నేటి యువత రాజకీయాల్లోకి రావాలని అవినీతి లేని తెలంగాణను నిర్మించుకోవాలన్నారు. బీసీలకు 9 జీవో ప్రకారం 42 శాతం టికెట్లు కేటాయిస్తున్నామని మహిళలకు కూడా టికెట్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పిస్తున్నామన్నారు. అభ్యర్థుల ఎంపిక చేపట్టి పూర్తిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు.


పరిశ్రమలో పూజలు నిర్వహించిన స్వామిగౌడ్

పారిశ్రామికవాడలో ఘనంగా ఆయుధ పూజ

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్, రంగారెడ్డినగర్ పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో బుధవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. పరిశ్రమలోని యంత్రాలకు యజమానులు, కార్మికులు పూజలు చేశారు. గాంధీనగర్‌లోని ఐలా అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీంద్ర రావు, సభ్యులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

మన్సూరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ తెలిపారు. బుధవారం నాగోల్ పోలీస్ స్టేషన్ బాధితులకు ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ మాట్లాడుతూ రెండు నెలల క్రితం పోగొట్టుకున్న వారి ఫోన్లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్(సీ-డాట్) సహకారంతో మొత్తం 32 సెల్‌ఫోన్లను రికవరీ చేశామని తెలిపారు. ఫోన్లను రికవరీ చేయడంలో కృషి చేసిన క్రైం ఎస్‌ఐ ఎస్.నర్సింహ, కానిస్టేబుళ్లు సుభాష్, సాయిష్, శ్రీకాంత్, హిమబిందులను ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యగౌడ్ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ శివనాగప్రసాద్, సిబ్బంది. బాధితులు ఉన్నారు.

దసరా శుభాకాంక్షలు



మియాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చెడుపై విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెపూడి గాంధీ అన్నారు. దసరా సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



అంబీర్ చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

హైదర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ అంబీర్ చెరువు వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆడపడుచులు పూలనే దేవతలుగా ఆరాధించడం మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

దసరా కోసం మార్కెట్‌లో కొనుగోళ్లు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా సామగ్రి కోసం బుధవారం మార్కెట్‌లో జనం బారులుతీరారు. జేఎన్‌టీయూ, ఎమ్మార్వో కార్యాలయం, టెంపుల్ బస్టాపు, ఆరోఫేజ్‌లలో పూలు, గుమ్మడికాయలు, ఇతర పూజా సామగ్రి కొనుగోలు కోసం వచ్చిన ప్రజలతో ఆ ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

నేడు రమ్యగ్రౌండ్‌లో దసరా వేడుకలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ మూడోఫేజ్ రమ్య గ్రౌండ్‌లో రామ్‌లీలా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు పట్లోళ్ల సాయినాథ్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పన్నాల హరీష్‌రెడ్డి సహకారంతో గురువారం సాయంత్రం 6.30 గంటల నుంచి జరిగే కార్యక్రమంలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రావణ దహనం, బాణసంచా, కూచిపూడి, ప్రత్యేక డ్యాన్స్ కార్యక్రమాలు ఉంటాయన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 17, వంకాయ 28, బెండకాయ 35, పచ్చి మిర్చి 28, బజ్జి మిర్చి 40, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 21, బీన్స్ 55, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండకాయ 40, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 33, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 28, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 16, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 90. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

జలమండలి అధికారుల సమాచారం

మీకోసం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి జలమండలి ఆపరేషన్స్ అండ్ మెయింటనెన్స్ అధికారుల సమాచారం. తాగునీటి సరఫరాతో పాటు భూగర్భ డ్రైనేజీ సమస్యలు ఏం ఉన్నా అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి పరిష్కారం కోరవచ్చు. సంబంధిత సెక్షన్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు స్పందించకుంటే జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్‌ను 8790729993 నంబర్‌లో సంప్రదించవచ్చు.

కూకట్‌పల్లి సబ్ డివిజన్-1	
కూకట్‌పల్లి సెక్షన్ మేనేజర్ డి.సతీష్ కుమార్	7995660980
భాగ్యనగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.ప్రియాంక	9154866653
వివేకానందనగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.ప్రియాంక	9154866653
ఎల్లమ్మబండ సెక్షన్ మేనేజర్ కె.జాన్సీ	9154866654
డిప్యూటీ జనరల్ మేనేజర్ టి.నాగప్రియ	9989996001
భరత్‌నగర్ సబ్ డివిజన్-2	
మూసాపేట్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	9154866652
భరత్‌నగర్ సెక్షన్ మేనేజర్ సయ్యద్ అబ్దుల్ జాకీ	9989999220
మోతీనగర్ సెక్షన్ మేనేజర్ ఎస్.విలియం ప్రకాష్	9154866652
గాయత్రీనగర్ సెక్షన్ మేనేజర్ పి.అన్వేత్ కుమార్	8790011922
డిప్యూటీ జనరల్ మేనేజర్ శివకుమార్	9989995270
కేపీహెచ్‌బీ సబ్ డివిజన్-3	
బాలానగర్ సెక్షన్ మేనేజర్ ఆర్.అనిల్‌కుమార్	9154866650
కేపీహెచ్‌బీ సెక్షన్ మేనేజర్ పి.శ్రీకాంత్‌రెడ్డి	9154297408
బాలాజీనగర్ సెక్షన్ మేనేజర్ ఎం.వైష్ణవి	9154866651
హస్మత్‌పేట్ సెక్షన్ మేనేజర్ యాదయ్య	9154297400
డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎండీ శంషీర్	9989992496

ఇంజనీరింగ్ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో ఇంజనీరింగ్ పనుల కోసం అధికారులను వార్డు కార్యాలయాలు లేదా సర్కిల్ కార్యాలయాల్లో కలిసి విన్నవించవచ్చు. కార్యాలయానికి వచ్చే వీలు కాని పక్షంలో ఫోన్‌లోనూ అధికారులను సంప్రదించి సమస్యలను చెప్పవచ్చు.

కూకట్‌పల్లి సర్కిల్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	గోవర్ధన్‌గౌడ్	9154299633
డీఈఈ	నిఖిల్‌రెడ్డి	9701365524
ఓల్డ్‌బోయిన్‌పల్లి ఏఈ	ఆశా	7331189482
బాలానగర్ ఏఈ	సునీల్‌కుమార్	7331170683
కూకట్‌పల్లి ఏఈ	సాయిప్రసన్న	7995007398
వివేకానందనగర్ ఏఈఈ	నిఖిల్	9948152336
డీఈఈ	రమేశ్	9909732030
హైదర్‌నగర్ ఏఈఈ	సీలం రాజీవ్	7995009083

మూసాపేట్ సర్కిల్..

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్	రమేశ్	9949994029
డీఈఈ	బానోత్ శంకర్	8897507965
కేపీహెచ్‌బీ ఏఈ	రంజిత్	7337367270
బాలాజీనగర్ ఏఈఈ	వర్షిణి	9381121636
అల్లాపూర్ ఏఈ	రంజిత్	7337367270
డీఈఈ	స్రవంతి	9701362691
ఫతేనగర్ ఏఈఈ	రాధాకృష్ణ	9703896873

జగమేలు తల్లికి ఘన పూజలు

వైభంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు ● మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ



గచ్చిబౌలి జీపీఆర్ఏ క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



ఆల్విన్‌కాలనీ డివిజన్ శిల్పా బృందావనంలో అమ్మవారికి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు

హైదర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్రనగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీదేవి పీఠం రేణక దేవి ఆలయంలో బుధవారం అమ్మవారు మహిసాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాష్టమి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ శిల్పా బృందావనంలో ఏర్పాటు చేసిన మండపంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పూజలు చేశారు. వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహలి, పూర్ణాహుతి, కలశోద్వాసన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్రకాలనీలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు వెంకటేశ్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు



వివేకానందనగర్ సుమిత్రనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



మూసాపేట్ ఆంజనేయనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ శిరీష బాబురావు



దసరా పండుగను పురస్కరించుకొని డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గౌతం గౌడ్ మహిళా గ్రూప్ ఆర్పీలకు చీరలు పంపిణీ చేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో అమ్మవారి మండపం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

గోపన్‌పల్లిలో..

రాయదుర్గం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి గోపన్‌పల్లి జర్నలిస్టుకాలనీలో బుధవారం దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయదుర్గ అవతారంలో సాక్షాత్కరించిన అమ్మవారిని దర్శించుకుని భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. మహార్ నవమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. ఈ హోమానికి జి.నిరంజన్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్ తదితరులు హాజరయ్యారు. ఉత్సవ నిర్వాహకులు ఉమా కైలాష్, శిరీషరెడ్డి, పద్మరెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



జర్నలిస్టు కాలనీలో ఉత్సవాల్లో పాల్గొన్న జి.నిరంజన్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్

పారిశుధ్యంపై పర్యవేక్షణ మెరుగుపడాలి

● జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో పారిశుద్ధ్య కార్యక్రమాల అమలుపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఏసీ శానిటేషన్ రఘుప్రసాద్‌లతో సమీక్ష నిర్వహించారు. ప్రైమరీ కలెక్షన్‌లో ఉన్న లోటుపాట్లు, జీవీపీ క్లియరెన్స్, అదనపు బిన్ల ఏర్పాటు, చెత్త సేకరణలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రభావవంతంగా చేపట్టేందుకు అధికారులు పర్యవేక్షణ పెంచాలన్నారు. చెత్త సేకరణ వాహనాలపై పర్యవేక్షణ ఉండాలని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చేసిన పనులను పరిశీలించి, ప్రతిపాదిత నిర్మాణాత్మక పరిష్కారాలను కమిషన్ సమీక్షించారు. నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత మెరుగుపడాలని, జవాబుదారీతనం, సమయానుకూల చర్యలు, పర్యవేక్షణ పెంచాలని అధికారులను ఆదేశించారు.

'పేదల ఇళ్లు కూల్చడం దారుణం'

గాజులరామారం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం ప్రాంతంలోని గాలి పోచమ్మ బస్తీ బాలయ్యనగర్‌లో హైడ్రా అధికారులు ఇళ్లను కూల్చి వేయ డం గర్హనీయమని మానవ హక్కుల వేదిక, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. హైడ్రా అధికారులు కూల్చి వేసిన ఇళ్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని ఏపీ ఎస్ఎఫ్‌సీ స్థలంలో పేదలు ఇళ్లు నిర్మించారన్న కారణంగా హైడ్రా అధికారులు కూల్చివేయడాన్ని దళిత బహుజన ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్ర భుత్వ భూముల పరిరక్షణ ముఖ్యమైనప్పటికీ ఇళ్లు లేని పేదలకు ఆవాసం కల్పించకుండా కూల్చివేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. హైడ్రా వల్ల ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించి, వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్‌ఎఫ్ సిటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, హెచ్‌ఆర్‌ఎఫ్‌సిటీ యూనియన్ కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ వలయంలో చింతల్ రోడ్డు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే పద్మ వ్యూహంలో చిక్కు కోవాల్సిందే. ప్రధానంగా చింతల్ బస్టాప్, గణేష్‌నగర్, చంద్రానగర్ తదితర ప్రాంతాల్లో నిత్యం ఇదే పరిస్థితి. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.



చింతల్‌లో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

యువతి అదృశ్యం



కీర్తిక (ఫైల్)

బోయిన్‌పల్లి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): స్నేహితులతో సినిమాకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన బుధవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం ఓల్డ్ బోయినపల్లికి చెందిన మెకానిక్ ఎర్వా శంకర్ కుమార్తె ఎర్వా కీర్తిక (2) రెండు సంవత్సరాలుగా స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నది. సెప్టెంబరు 30న సాయంత్రం 4 గంటలకు ఆమె తన పాఠశాల సిబ్బందితో కలిసి సినిమాకి వెళ్తున్నానని తండ్రికి చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయింది. కానీ ఆమె తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. అయితే ఆ రోజు ఆమె స్నేహితుల్లో ఎవరు కూడా సినిమాకు వెళ్లలేదని పాఠశాల సిబ్బందిని ఆరా తీయగా తండ్రికి తెలిసింది. ఆమె కోసం బంధువులను ఆరా తీయగా ఫలితం లేకుండా పోయిందని యువతి తండ్రి తెలిపాడని ఎస్ఐ పేర్కొన్నారు. కాగా నాలుగు నెలల క్రితం తన కుమార్తె సందీప్ అనే వ్యక్తితో గంటల తరబడి ఫోన్లో మాట్లాడడం చూసానని, తన కుమార్తె కనిపించకుండా పోవడానికి సందీప్ కారణమని అనుమానిస్తున్నాడని ఆమె తండ్రి పేర్కొన్నాడు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

గాంధీ ఆస్పత్రి నుంచి రోగి సహాయకురాలి అదృశ్యం



భూమమ్మ (ఫైల్)

బౌద్ధనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాంధీ ఆస్పత్రి నుంచి రోగి సహాయకురాలు అదృశ్యమైన సంఘటన చిలకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా బురుపల్లె గ్రామానికి చెందిన భూమమ్మ(50) తన కుమారుడిని కాలి ప్లాస్టిక్ సర్జరీ నిమిత్తం పదిహేను రోజుల క్రితం గాంధీ ఆస్పత్రిలో చేర్పించింది. కుమారుడికి భూమమ్మ సహాయకురాలిగా ఉంది. సెప్టెంబరు 28న ఉదయం పదిన్నర సమయంలో భూమమ్మ ఎవ్వరికి చెప్పకుండా ఆస్పత్రి నుంచి వెళ్లిపోయింది. ఆమె కోసం కుటుంబసభ్యులు, బంధువులు పలుచోట్ల వెతికినా ఫలితం లేదు. దీంతో కుమార్తె గులకంట భవ్య తన తల్లి కనిపించటం లేదని మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

● లులు మాల్‌లో దాండియా సంబురాలు





దసరా ఉత్సవాల్లో భాగంగా కేపీహెచ్‌బీలోని లులు మాల్‌లో నిర్వహించిన దాండియా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి)

బోరబండ రైల్వేస్టేషన్‌లో ఎంఎంటీఎస్ రైళ్ల సమాచారం

అల్లాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): బోరబండ ఎంఎంటీఎస్ స్టేషన్ నుంచి లింగంపల్లి, హైద్రాబాద్, ఫలక్‌నుమా(వయా సికింద్రాబాద్) వైపునకు సమయ సూచికలు, రైల్వే స్టేషన్‌లో అధికారులు ఇచ్చిన సమాచారం. ++ గుర్తు కలిగిన ట్రైన్ సోమవారం నుంచి శుక్రవారం వరకు అని అర్థం. && గుర్తు కలిగినవి కొత్తగా, అంటే 20-04-2025 నుంచి పునరుద్ధరించినవి. %% గుర్తు కలిగిన రైలు ఘట్‌కేసర్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. cc గుర్తు కలిగిన రైలు మేడ్చల్ నుంచి ప్రారంభమై లింగంపల్లి వయా బోరబండ వెళ్తుంది. అనివార్య కారణాలతో ట్రైన్ రద్దు కావడం, సమయ సూచికలో మార్పుల కోసం స్టేషన్ అధికారులను సంప్రదించగలరు.

లింగంపల్లి వైపు:

ఉదయం: 05:57, 06:12, 06:30++, 07:09&&, 07:22, 08:17, 08:32, 08:49%% 09:02, 09:22cc, 09:42, 09:42, 10:17, 10:17, 10:27++, 11:12

మధ్యాహ్నం: 12:01&&

సాయంత్రం: 16:57, 17:42++, 17:43, 17:57, 18:27, 18:51&&, 27:22, 27:15++. **రాత్రి:** 20:11, 20:22, 20:42++, 28:02, 28:07, 28:41&&, 28:42++, 22:12, 22:37, 23:06&&, 23:17++. **అర్ధరాత్రి:** 00:17

ఫలక్‌నుమా వైపు

ఉదయం: 04:16, 06:16, 07:01, 07:41++, 8:46, 09:15, 09:51, 10:41, 11:36&&

సాయంత్రం: 16:31++, 16:56&&, 17:29, 17:46&&, 17:56++, 18:16, 18:56++, 27:36

రాత్రి: 20:11&&, 20:16++, 28:41, 28:51, 22:29, 22:36(సికింద్రాబాద్ వరకు)&&, 23:05++, 23:40

హైదరాబాద్‌కు: (వయా బేగంపేట, ఖైరతాబాద్, లక్డీకాపూల్)

ఉదయం: 07:20, 08:15, 10:05

సాయంత్రం: 16:20++&&, 17:30, 27:10

రాత్రి: 20:13, 29:25

మేడ్చల్‌కు (వయా బేగంపేట, సంజీవయ్య పార్కు, జేమ్స్ స్ట్రీట్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, సఫిల్‌గూడ, రామకిష్టాపురం, అమ్ముగూడ, అల్వాల్, బొల్లారం, గుండ్లపోచంపల్లి, గౌడవల్లి)..

ఉదయం: 10:26

సాయంత్రం: 18:46

ఘట్‌కేసర్‌కు (వయా ఫిరోజ్‌గూడ, సుచిత్ర, నేరేడ్‌మెట్, చర్లపల్లి)..

సాయంత్రం: 17:36

యూసీడీ అధికారుల సమాచారం

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో యూసీడీ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) అధికారులను మూసాపేట్‌లోని వారి కార్యాలయాల్లో కలవొచ్చు. మహిళాభివృద్ధి కోసం ఇక్కడి ప్రాజెక్టు అధికారులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు పనిచేస్తారు. కొత్తగా మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలన్నా, ఇందిరమ్మ క్యాంటీన్లు, స్వయం ఉపాధి కోసం లోన్లు, మహిళల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న, చేయబోయే పథకాల గురించి అడిగి తెలుసుకోవచ్చు. సీవో (కమ్యూనిటీ ఆర్గనైజర్లు) సంబంధిత జీహెచ్‌ఎంసీ వార్డు కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారు.

కూకట్‌పల్లి సర్కిల్..	
ప్రాజెక్టు ఆఫీసర్, భోగీశ్వర్లు	9154299633
ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్, మహిపాల్‌రెడ్డి, సీవో	9959447333
బాలానగర్ డివిజన్, మహిపాల్‌రెడ్డి, సీవో	9959447333
కూకట్‌పల్లి డివిజన్, సుజాత, సీవో	9949039532
వివేకానందనగర్ డివిజన్, పాపన్న గౌడ్, సీవో	9182499400
హైదర్‌నగర్ డివిజన్, ముస్తఫా, సీవో	9908575955
ఆల్విన్‌కాలనీ డివిజన్, ముస్తఫా, సీవో	9908575955
మూసాపేట్ సర్కిల్..	
ప్రాజెక్టు ఆఫీసర్, జంధ్యాల ఉమా	9885476219
కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్, ఎన్.కిషోర్ కుమార్, సీవో	9966456202
అల్లాపూర్ డివిజన్, ఎన్.కిషోర్ కుమార్, సీవో	9966456202
బాలాజీనగర్ డివిజన్, కె.మురళి, సీవో	8008494467
మూసాపేట్ డివిజన్, కె.మురళి, సీవో	8008494467
ఫతేనగర్ డివిజన్, సి. ఇందిరా, సీవో	9949137772

దసరా శుభాకాంక్షలు తెలిపిన పర్యాటక మంత్రి జూపల్లి

హైదరాబాద్, అక్టోబర్ 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విజయదశమి(దసరా) పండగ శుభాకాంక్షలు తెలిపారు. విశేష భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి పూజలు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుకగా జరుపుకొన్నారని పేర్కొన్నారు. ఊరు, వాడలు అంతా అమ్మ వారి సంబరాలతో భక్తి భావం ఉట్టిపడుతోందని తెలిపారు. ప్రధానంగా ఈ యేడు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం- రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు, దుర్గమ్మ ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నట్టు ఆయన బుధవారం తెలిపారు.



రావణుడి దహన కార్యక్రమానికి ప్రతిమను ఆటోలో తీసుకెళ్తున్నారు. ఈ దృశ్యం కూకట్‌పల్లి ప్రాంతంలో కనిపించింది. స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి





కూకట్‌పల్లిలో పలు వైన్స్‌షాపుల వద్ద మందుబాబులు బారులుదీరారు. గురువారం దసరా పండగ, గాంధీ జయంతి ఒకే రోజు వచ్చాయి. దీంతో మద్యం షాపులు బంద్ దృష్ట్యా ఆయా ప్రాంతాల్లో రద్దీ నెలకొంది.
స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి

అనుమానాస్పద స్థితిలో యువతి ఆత్మహత్య



యషిక (ఫైల్)

రాజేంద్రనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి ఉరి వేసుకుని అనుమానాస్పదస్థితిలో ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌గూడ బస్తీలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌గూడకు చెందిన బండారు రమేశ్ కూతురు బండారి యషిక (29) విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించారు. ప్రస్తుతం నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. బుధవారం మధ్యాహ్నం హైదర్‌గూడలో ఉన్న ఇంటిలోని తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కుటుంబసభ్యులు రాజేంద్రనగర్ పోలీసులు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చ్యురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

డీఆర్‌సీ కేంద్రం పరిశీలన

యూసుఫ్‌గూడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. ఇప్పటికే ఎన్నికల అధికారులు తుది ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి, సికింద్రాబాద్ ఆర్డీవో పి.సాయిరాం, ఏఆర్‌ఓ, సర్కిల్-19 డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి, అధికారులు బుధవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి(కేవీబీఆర్) ఇండోర్ స్టేడియంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడి నుంచే పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు వెళ్తాయి. ఈవీఎం, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. వాహనాలు నిలిపే ప్రాంతాన్ని వారు పరిశీలించారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మద్దతు కూడగడుతున్న విజయలక్ష్మి

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచేందుకు యాదవ ప్రముఖుల మద్దతు కూడగడుతున్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని యాదవ సంఘాల ప్రముఖులు, ప్రతినిధులను స్వయంగా కలుస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన దివంగత లక్ష్మీనారాయణ యాదవ్ కోడలైన విజయలక్ష్మి తనకు టికెట్ లభిస్తే తప్పకుండా విజయం సాధిస్తానన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.



కేటలీనా ఛానెల్‌ను ఈది నగరానికి వచ్చిన గంధం క్వీని విక్టోరియా, ఆమె కుమారుడు స్టీఫెన్

సప్త జలసంధులను ఈదడమే లక్ష్యం

● గంధం క్వీని విక్టోరియా

బర్కత్‌పుర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ సప్త జలసంధులను ఈదటమే లక్ష్యం అని అంతర్జాతీయ స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా తెలిపారు. ఇప్పటికే రెండు జలసంధులను స్విమ్ చేశామన్నారు. ఐదు ఛానెల్‌ను కూడా తన కుమారుడి స్టీఫెన్‌తో ఈదీ వరల్డ్ రికార్డు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లోని కేటలీనా ఛానెల్‌ను ఈదీ బుధవారం నగరానికి వచ్చిన సందర్భంగా బర్కత్‌పురలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కేటలీనా ఛానెల్‌ను 42 కిలో మీటర్ల దూరాన్ని ఈదీ రికార్డు నెలకొల్పామన్నారు. త్వరలో న్యూజిల్యాండ్.. కుక్‌జలసంధి, ఇంగ్లాండ్.. నార్త్ జలసంధి, ఆఫ్రికా ఖండంలో ఇబ్రాల్చర్ జలసంధి, జర్మనీ.. తిరుచూ జలసంధిలను ఈదటమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం సహకరిస్తే ఈ జలసంధులను ఈది వరల్డ్ రికార్డు నెలకొల్పుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

పండగ సందడి



జేఎన్‌టీయూ పూలమార్కెట్ వద్ద రద్దీ

కూకట్‌పల్లిలో దసరా పండగ సందడి నెలకొంది. ఇటీవల జీఎస్టీ సవరణలు చేయగా వాహనాల ధరలు కొంత వరకు తగ్గడంతో షోరూమ్‌లు వద్ద టూవీలర్‌లను కొనేందుకు ప్రజలు ఆసక్తిని చూపారు. షోరూమ్‌లు.. ఆఫర్లు కూడా ప్రకటించడంతో రద్దీ కనిపించింది. అలాగే జేఎన్‌టీయూ పూలమార్కెట్ వద్ద పూలు కొనేందుకు వచ్చిన ప్రజలతో కిటకిటలాడింది. జియాగూడ ప్రాంతంలో మేకలు, గొర్రెలు కొనేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి



కిటకిటలాడుతున్న పూల మార్కెట్



జియాగూడలో మండిలో విక్రయానికి తెచ్చిన మేకలు



బైక్‌ను పరిశీలిస్తున్న వ్యక్తి, కుటుంబసభ్యులు



మేకపోతును కొనుగోలు చేసి తీసుకెళ్తున్న వ్యక్తులు



గొర్రెలు, మేకపోతులను కొనుగోలు చేసేందుకు తరలివచ్చిన ప్రజలతో కిటకిటలాడిన జియాగూడ ప్రాంతం





నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

నయనానందకరం

రవీంద్రభారతి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి నృత్యం ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపజేశారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రవీంద్రభారతి వేదికగా జరిగిన సంగీత, నృత్యోత్సవం బుధవారంతో ముగిసింది. చివరి రోజు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ నాట్య గురువు డాక్టర్ అరుణా భిక్షు శిష్య బృందం దేవీ దర్శనం కూచిపూడి నృత్యాంశాలను ప్రదర్శించింది. శివుడి పంచభూతాల స్వరూపం అని చాటుతూ సాగిన భో శంభో కీర్తనకు నర్తించి అలరించింది. దివంగత భిక్షు రాసిన శ్లోకంతో ప్రారంభమై విశేషంగా ఆసక్తికరంగా సాగింది. అంతకు ముందు సూర్యప్రకాష్, వడ్డి వరలక్ష్మి, శివశంకరరావు స్మారక సేవా సమితి కళాకారులు వీనులవిందుగా అమ్మవారిని స్తుతిస్తూ జానపద భక్తి సంగీతం సమర్పించి కరతాళ ధ్వనులు అందుకున్నారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల, నాట్య గురువు కళాకృష్ణ, సాంస్కృతి శాఖ మాజీ డైరెక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొని నృత్య కళాకారులను, గాయకులను సత్కరించి అభినందించారు.

వాటర్‌ప్రూఫింగ్ సంస్థను ప్రారంభించిన కేటీఆర్

అల్లాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ యూసూఫ్ నగర్‌లో నవయువకులు స్థాపించిన ఓ వాటర్ ప్రూఫింగ్ సంస్థను మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు బుధవారం ప్రారంభించారు. వారం క్రితం నిర్వాహకుడు ఇంరోజ్ తన ఎక్స్ అకౌంట్ ద్వారా ట్విట్ చేస్తూ కేటీఆర్‌కు ట్యాగ్ చేశారు. స్పందించిన ఆయన బుధవారం స్వయంగా సంస్థకు చేరుకుని యువకులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. యువత ఉద్యోగం కోసం ప్రయత్నించే బదులు తామే మరొకరికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగపర్చుకోవాలని, తద్వారా తమకే కాకుండా సమాజానికి కూడా మేలుచేసినవారవుతారని అభిప్రాయపడ్డారు. అనంతరం నిర్వాహకుడు ఇంరోజ్ మాట్లాడుతూ, 'డోన్ట్ బీ అ జాబ్ సీకర్, బీ అ జాబ్ క్రియేటర్ - ఉద్యోగాన్వేషకులు కాకండి, ఉద్యోగాల సృష్టికర్తలు కండి - అన్న సిద్ధాంతాన్ని నమ్మి, ఎనిమిది మంది యువకులతో కలిసి తాను వాటర్ ప్రూఫింగ్ సంస్థ ఆరు మాసాల క్రితం ప్రారంభించానన్నారు. అప్పుడు కార్యాలయం లేదని, ప్రస్తుతం ఆర్థిక పరిపుష్టికి చేరడంతో పూర్తిస్థాయిలో కార్యకలాపాల నిర్వహణకు తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, పలు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి పొందుతున్న యువకులతో కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సబీహ బేగం

సమాజ సేవలో పోలీసులు ముందుంటారు

● సీపీ వీసీ సజ్జనార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని కమిషనరేట్‌లో బుధవారం వికలాంగుల నెట్‌వర్క్, ఫ్రీడం అసోసియేషన్, ట్రిపుల్ ఆర్ ఫౌండేషన్, ఎస్ఏఎంసీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీ దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేశారు. సమాజంలోని నిస్సహాయులకు, ముఖ్యంగా దివ్యాంగులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అన్నారు. దివ్యాంగులకు వీల్ చైర్‌లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ క్రైం తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ అపూర్వారావు, దివ్యాంగుల సంఘాల నాయకుడు ఎం. శ్రీనివాసులు, న్యాయవాది రాపోలు భాస్కర్, డాక్టర్ విజయభాస్కర్, టీవీ నటుడు లోహిత్‌కుమార్, పీడబ్ల్యూ ట్రస్ట్ సభ్యుడు చిదం శ్రీనివాస్, ఎస్ఏఎంసీ ట్రస్ట్ సభ్యులు సామ్రాజ్యలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.



దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్

భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య

● కల్లు తాగిన మైకంలో దారుణం

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య ఉదంతమిది. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ పెద్దకొత్తపల్లికి చెందిన దేవరపాగ బాలస్వామి(60), డి.దేవమ్మ(54) భార్యాభర్తలు. బతుకు దెరువు కోసం చాలా ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్ గుడిసెల్లో ఉంటున్నారు. దంపతులిద్దరూ ఉదయాన్నే కూలీ పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి వస్తూ కాంపౌండ్‌లో కల్లు తాగేవారు. తాగిన మైకంలో ఇద్దరూ అరుస్తూ గొడవ పడుతుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి కల్లు తాగిన దంపతులిద్దరూ గొడవపడ్డారు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో తీవ్ర ఆవేశానికి గురైన దేవమ్మ ఇంట్లోని పెద్ద సుత్తితో భర్త బాలస్వామి తలపై గట్టిగా మోదింది. తీవ్రంగా గాయపడిన బాలస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంత జరిగినా చుట్టుపక్కల వాళ్లు రోజూ జరిగే తంతే అనుకొని లైట్‌గా తీసుకున్నారు. దేవమ్మ స్వయంగా బయటకు వచ్చి చెప్పే వరకు విషయం ఎవరికీ తెలియలేదు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న బాలస్వామిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బోరబండ పోలీసులు బాలస్వామి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా, మృతుడు బాలస్వామి భార్య దేవమ్మను తరచూ వేధించేవాడని, రక్తం కారేలా కొట్టేవాడని, జుట్టు పట్టి బలవంతంగా బయటకు ఈడ్చుకు వచ్చేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో మంత్రి వివేక్ పాల్గొన్న కార్యక్రమంలో కల్లు తాగిన మత్తులో ఉన్న దేవమ్మ డ్యాన్స్ కూడా చేసిందని బస్తీవాసులు తెలిపారు. కుమారుడు డి.వెంకటేష్ ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీసీలకు మరింత ప్రాధాన్యత

మాజీ ఎంపీ వి. హనుమంతరావు

హైదరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రానున్న కాలంలో బీసీలకు మరింత ప్రాధాన్యత లభించనుందని, స్థానిక ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ వి.హన్మంతరావు అన్నారు. ఎన్నికలకు ముందుగానే 4500 కిమీ పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాల సమస్యలు స్వయంగా తెలుసుకున్నారని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల, జనగణన చేసి బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కామారెడ్డిలో బహిరంగ సభలో 42% బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో దాన్ని అమలు చేస్తున్నారన్నారు. బీసీలకు అవకాశాలు దక్కకుండా కొంత మంది నేతలు పిటీషన్‌లు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. అయినప్పటికీ మంత్రి పొన్నం, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌లు బీసీల కోసం ప్రత్యేక కార్యాచరణకు కృషి చేస్తున్నారన్నారు.

చైనా మాంజా విక్రేతల అరెస్టు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చైనామాంజా విక్రయిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అరెస్టు చేశారు. వారి నుంచి లక్షల విలువైన నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. మంగళ్‌హాట్‌కు చెందిన సుమిత్ సింగ్ (31), రాజేష్‌సింగ్ (52)లు మంగళ్‌హాట్ ప్రాంతంలో పతంగులు, మాంజా విక్రయ దుకాణం నిర్వహిస్తున్నారు. వీరు నిషేధిత చైనా మాంజాను సేకరించి, విక్రయిస్తున్నారు. ఈ దందాపై పక్కా సమాచారం అందుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, మంగళ్‌హాట్ పోలీసులు కలిసి వీరి దుకాణంపై దాడి చేశారు. రూ.7.20 లక్షల విలువైన చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. వారిపై గతంలోనూ చైనా మాంజా అమ్మినట్లు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.



ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

67 మద్యం సీసాల స్వాధీనం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ పోలీసుల తనిఖీల్లో 67 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం శంషాబాద్‌లో ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో గోవా, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. తనిఖీల్లో సీఎస్‌టీ ఎఫ్‌టీంకు సంబంధించి అంజిరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, మరోవైపు బీ టీమ్ నుంచి సీఐలు బిక్షారెడ్డి, నాగరాజులు పాల్గొన్నారు.



నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న బాణసంచా

బాణసంచా పట్టివేత

● ఒకరి అరెస్టు, రూ. 6 లక్షల విలువైన క్రాకర్స్ స్వాధీనం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గోదాంలో అక్రమంగా నిల్వ చేసిన బాణసంచా పట్టుకున్నారు. ఒకరిని సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, అఫ్జల్‌గంజ్ పోలీసులు కలిసి అరెస్టు చేశారు. లక్షల విలువైన క్రాకర్స్ స్వాధీనం చేసుకున్నారు. బేగంబజార్‌కు చెందిన మహిపాల్ సింగ్ (23) డీఆర్ కాంప్లెక్స్‌లో గోదాం నిర్వహిస్తున్నాడు. అతడు అక్రమంగా బాణసంచా నిల్వ చేశాడు. ఈ దందాపై పక్కా సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి గోదాంపై దాడులు చేశారు. నిల్వ చేసిన రూ. 6 లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. అతడిని అరెస్టు చేశారు.

రావణ దహనం వైభవంగా నిర్వహిస్తాం

● మంత్రి వివేక్ వెంకటస్వామి

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నట్లే బోరబండ బస్టాపు వద్ద ఈసారి కూడా రావణ దహనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బోరబండ సైట్-1 కాలనీ షహీద్ తుర్రెబాజ్ ఖాన్ సామాజిక భవనంలో కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసి యుద్దీన్ ఆధ్వర్యంలో దసరా వేడుకలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మోసాల పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ముఖ్యా విజయ్ బాబు, బండ్రు శోభారాణి, మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

మహిషాసురమర్దినిగా దుర్గమ్మ

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో శరన్నవరాత్రి ఉత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. వేడుకల్లో భాగంగా బుధవారం 10వ రోజు ఆలయాలు, మండపాల్లోని అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. పలు మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

-కుత్బుల్లాపూర్ జోన్ బృందం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి)

నిజాంపేట, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): నిజాంపేటలోని దుర్గామాత ఆలయంలో బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు, గ్రామ పెద్దలు మేకల వెంకటేశం, లీడర్ నర్సింహారెడ్డి, ఆయన కుటుంబసభ్యులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వెంకటసత్యనారాయణచార్యులు, అయినవోలు సౌండిల్య ఆధ్వర్యంలో మహాపూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.


దూలపల్లిలో దుర్గా మాత ఆలయంలో మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు


నిజాంపేట కార్పొరేషన్ ఎన్టీఆర్ నగర్‌లోని మండపంలో జరిగిన పూజలో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్ ముత్యాలమ్మ కమిటీ సభ్యులు, అసోసియేషన్ కమిటీ సభ్యులు


పూర్ణాహుతిని తీసుకెళ్తున్న కొలన్ శ్రీనివాస్‌రెడ్డి కుటుంబసభ్యులు, మేకల వెంకటేశం దంపతులు


నిజాంపేటలోని దుర్గామాత ఆలయంలో భక్తులకు అన్నదానం


రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగిన నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కార్మిక నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్


గాజులరామారం, సూరారం డివిజన్లలో దుర్గామాత మండపాల వద్ద నిర్వహించిన పూజాల్లో పాల్గొన్న టీడీపీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ తదితరులు


రంగారెడ్డినగర్‌లో నిర్వహించిన అమ్మవారి పూజల్లో రంగారెడ్డినగర్ కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ తదితరులు


కుత్బుల్లాపూర్‌లో అమ్మవారి ఆలయంలో నిర్వహించిన అన్నదానకార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ గౌడ్


కుత్బుల్లాపూర్‌లోని వేణుగోపాల స్వామి ఆలయంలో పూజల్లో మాజీ కార్పొరేటర్ కేఎం పద్మా ప్రతాప్

పేదల ఇళ్లు కూల్చివేయడం దారుణం: డీబీఎఫ్

గాజులరామారం , అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాజులరా మారం ప్రాంతంలోని గాలి పోచమ్మ బస్తీ బాలయ్యనగర్‌లో హైడ్రా అధికారులు ఇళ్లను కూల్చి వేయ డం గర్హనీయమని మానవ హక్కుల వేదిక, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. హైడ్రా అధికారులు కూల్చి వేసిన ఇళ్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని ఏపీ ఎస్ఎఫ్‌సీ స్థలంలో పేదలు ఇళ్లు నిర్మించారన్న కారణంగా హైడ్రా అధికారులు కూల్చివేయడాన్ని దళిత బహుజన ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ ముఖ్యమైనప్పటికీ ఇళ్లు లేని పేదలకు ఆవాసం కల్పించకుండా కూల్చివేయడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. హైడ్రా వల్ల ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించి, వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ఎఫ్ సిటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, హెచ్ఆర్ఎఫ్‌సిటీ యూనియన్ కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ వలయంలో చింతల్ రోడ్డు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే పద్మ వ్యూహంలో చిక్కుకోవాల్సిందే. ప్రధానంగా చింతల్ బస్టాప్ , గణేష్‌నగర్, చంద్రానగర్ తదితర ప్రాంతాల్లో నిత్యం ఇదే పరిస్థితి. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.


చింతల్‌లో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

సినిమాకు వెళ్లొచ్చేలోగా ఇల్లు గుల్ల

దుండిగల్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి) : సినిమాకు వెళ్లి ఇంటికి వచ్చే సరికి దొంగలు ఇల్లు గుల్ల చేశారు. దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బౌరంపేట కీర్తి హోమ్స్‌లో నివాసముంటున్న కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సినిమాకు వెళ్లారు. దొంగలు ఇంటి తాళం పగులకొట్టి ఇంట్లో ఉన్న 14 తులాలు బంగారం , రూ. 18 వేల నగదు ఎత్తు కెళ్లారు. సినిమా చూసి ఇంటికి వచ్చిన కృష్ణారెడ్డి ఇంటి తాళం విరగ్గొట్టి ఉండటంతో ఇంట్లోకి వెళ్లి చూడగా బంగారం, నగదు కనిపించ లేదు. బాధితుడి సమాచారం మేరకు దుండిగల్ పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.


దొంగలు పగలు కొట్టిన కబోర్డు

దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ పేరుతో ఆర్డర్ ఇచ్చి..

- వ్యాపారవేత్త నుంచి రూ.2.26 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎయిర్‌ఫోర్స్ అకాడమీ అధికారినంటూ వ్యాపారవేత్తను సంప్రదించిన సైబర్ నేరగాడు ఆర్డర్ పేరు చెప్పి రూ.2.26 లక్షలు కాజేశాడు. నగరానికి చెందిన కంపోస్టబుల్ మ్లచ్ షీట్స్ (నేలలో తేమ నిలుపుతూ, గడ్డి పెరగకుండా నిరోధించే) తయారీ సంస్థ ఎండీని సైబర్ నేరగాడు సెప్టెంబరు 18న ఫోన్‌లో సంప్రదించాడు. తనపేరు కునాల్ అని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో అధికారినని పరిచయం చేసుకున్నాడు. తమకు ఒక టన్ను కంపోస్టబుల్ మ్లచ్ షీట్స్ సరఫరా చేయాలని కోరాడు. దానికి సంబంధించి నకిలీ జీఎస్టీ, ఇతర పత్రాలను వాట్సాప్ ద్వారా పంపాడు. తర్వాత ఆర్డర్ డెలివరీ చేయకముందు వెండర్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపాలని కోరాడు. తర్వాత వివిధ పన్నులు, రీఫండ్ పేరుతో రూ.2.26 లక్షలు వేర్వేరు ఖాతాలకు బదిలీ చేయించుకున్నాడు. ఇంకా డబ్బు డిమాండ్ చేయడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.



కుత్బుల్లాపూర్ గ్రామంలోని కార్పొరేటర్ కార్యాలయంలో బుధవారం పారిశుద్ధ్య కార్మికులకు దసరా కానుకలు అందజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్‌సింహారెడ్డి. -(పేట్‌బషీరాబాద్, ఆంధ్రజ్యోతి)

వయోవృద్ధులను ప్రేమగా చూడాలి

● ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అనుభవం అనేది పుస్తకాల్లో దొరకదని వృద్ధుల సాన్నిహిత్యంలో లభిస్తుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని ప్రసూన నగర్ కమ్యూనిటీ హాల్లో, కుత్బుల్లాపూర్ గ్రామంలోని సినియర్ సిటిజన్స్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. వయోవృద్ధుల నేటి యువతీ యువకులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇంట్లోని వయో వృద్ధులను భారంగా భావించకుండా వారితో ప్రేమగా ఉన్నట్లైతే జీవితంలో ఆటు పోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుంచి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఎస్.నర్సింహారెడ్డి, బల్వంత్‌రెడ్డి, ఆర్ మురళి, సుబ్బారావు, సాగర్‌రెడ్డి, సినియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

పారిశ్రామికవాడలో ఘనంగా ఆయుధ పూజ

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్, రంగారెడ్డినగర్ పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో బుధవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. పరిశ్రమలోని యంత్రాలకు యజమానులు, కార్మికులు పూజలు చేశారు. గాంధీనగర్‌లోని ఐలా అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీంద్ర రావు, సభ్యులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



పరిశ్రమలో పూజలు నిర్వహించిన స్వామిగౌడ్

దసరా శుభాకాంక్షలు తెలిపిన పర్యాటక మంత్రి జూపల్లి

హైదరాబాద్, అక్టోబర్ 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విజయదశమి(దసరా) పండగ శుభాకాంక్షలు తెలిపారు. విశేష భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి పూజలు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుకగా జరుపుకొన్నారని పేర్కొన్నారు. ఊరు, వాడలు అంతా అమ్మ వారి సంబరాలతో భక్తి భావం ఉట్టిపడుతోందని తెలిపారు. ప్రధానంగా ఈ యేడు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయని పేర్కొన్నారు. ప్రజాసంక్షేమం- రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న ప్రభుత్వానికి ప్రజల మద్దతు, దుర్గమ్మ ఆశీస్సులు లభించాలని కోరుకుంటున్నట్టు ఆయన బుధవారం తెలిపారు.



రావణుడి దహన కార్యక్రమానికి ప్రతిమను ఆటోలో తీసుకెళ్తున్నారు. ఈ దృశ్యం కూకట్‌పల్లి ప్రాంతంలో కనిపించింది. స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి





కూకట్‌పల్లిలో పలు వైన్స్‌షాపుల వద్ద మందుబాబులు బారులుదీరారు. గురువారం దసరా పండగ, గాంధీ జయంతి ఒకే రోజు వచ్చాయి. దీంతో మద్యం షాపులు బంద్ దృష్ట్యా ఆయా ప్రాంతాల్లో రద్దీ నెలకొంది.
స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి

అనుమానాస్పద స్థితిలో యువతి ఆత్మహత్య



యషిక (ఫైల్)

రాజేంద్రనగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ఓ యువతి ఉరి వేసుకుని అనుమానాస్పదస్థితిలో ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన రాజేంద్రనగర్ సర్కిల్ హైదర్‌గూడ బస్తీలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదర్‌గూడకు చెందిన బండారు రమేశ్ కూతురు బండారి యషిక (29) విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించారు. ప్రస్తుతం నగరంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. బుధవారం మధ్యాహ్నం హైదర్‌గూడలో ఉన్న ఇంటిలోని తన గదిలో ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. కుటుంబసభ్యులు రాజేంద్రనగర్ పోలీసులు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

డీఆర్‌సీ కేంద్రం పరిశీలన

యూసుఫ్‌గూడ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక హడావుడి మొదలైంది. ఇప్పటికే ఎన్నికల అధికారులు తుది ఓటరు జాబితాను ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి, సికింద్రాబాద్ ఆర్డీవో పి.సాయిరాం, ఏఆర్‌ఓ, సర్కిల్-19 డీఎంసీ రజనీకాంత్‌రెడ్డి, అధికారులు బుధవారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి(కేవీబీఆర్) ఇండోర్ స్టేడియంలోని డీఆర్‌సీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడి నుంచే పోలింగ్ బూత్‌లకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు వెళ్తాయి. ఈవీఎం, వీవీ ప్యాట్‌లు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. వాహనాలు నిలిపే ప్రాంతాన్ని వారు పరిశీలించారు. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా ఎన్నిక నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

మద్దతు కూడగడుతున్న విజయలక్ష్మి

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న కంజర్ల విజయలక్ష్మి యాదవ్ తన అభ్యర్థిత్వాన్ని బలపరిచేందుకు యాదవ ప్రముఖుల మద్దతు కూడగడుతున్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలోని యాదవ సంఘాల ప్రముఖులు, ప్రతినిధులను స్వయంగా కలుస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా పనిచేసిన దివంగత లక్ష్మీనారాయణ యాదవ్ కోడలైన విజయలక్ష్మి తనకు టికెట్ లభిస్తే తప్పకుండా విజయం సాధిస్తానన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు.



కేటలీనా ఛానెల్‌ను ఈది నగరానికి వచ్చిన గంధం క్వీని విక్టోరియా, ఆమె కుమారుడు స్టీఫెన్

సప్త జలసంధులను ఈదడమే లక్ష్యం

● గంధం క్వీని విక్టోరియా

బర్కత్‌పుర, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ సప్త జలసంధులను ఈదటమే లక్ష్యం అని అంతర్జాతీయ స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా తెలిపారు. ఇప్పటికే రెండు జలసంధులను స్విమ్ చేశామన్నారు. ఐదు ఛానెల్‌ను కూడా తన కుమారుడి స్టీఫెన్‌తో ఈదీ వరల్డ్ రికార్డు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల అమెరికాలోని లాస్‌ఏంజెల్స్‌లోని కేటలీనా ఛానెల్‌ను ఈదీ బుధవారం నగరానికి వచ్చిన సందర్భంగా బర్కత్‌పురలో ఆమె విలేకరులతో మాట్లాడారు. కేటలీనా ఛానెల్‌ను 42 కిలో మీటర్ల దూరాన్ని ఈదీ రికార్డు నెలకొల్పామన్నారు. త్వరలో న్యూజిల్యాండ్.. కుక్‌జలసంధి, ఇంగ్లాండ్.. నార్త్ జలసంధి, ఆఫ్రికా ఖండంలో ఇబ్రాల్టర్ జలసంధి, జర్మనీ.. తిరుచూ జలసంధిలను ఈదటమే లక్ష్యమన్నారు. ప్రభుత్వం సహకరిస్తే ఈ జలసంధులను ఈది వరల్డ్ రికార్డు నెలకొల్పుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

పండగ సందడి



జేఎన్‌టీయూ పూలమార్కెట్ వద్ద రద్దీ

కూకట్‌పల్లిలో దసరా పండగ సందడి నెలకొంది. ఇటీవల జీఎస్టీ సవరణలు చేయగా వాహనాల ధరలు కొంత వరకు తగ్గడంతో షోరూమ్‌లు వద్ద టూవీలర్‌లను కొనేందుకు ప్రజలు ఆసక్తిని చూపారు. షోరూమ్‌లు.. ఆఫర్లు కూడా ప్రకటించడంతో రద్దీ కనిపించింది. అలాగే జేఎన్‌టీయూ పూలమార్కెట్ వద్ద పూలు కొనేందుకు వచ్చిన ప్రజలతో కిటకిటలాడింది. జియాగూడ ప్రాంతంలో మేకలు, గొర్రెలు కొనేందుకు ప్రజలు భారీగా తరలివచ్చారు.

స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఆంధ్రజ్యోతి



కిటకిటలాడుతున్న పూల మార్కెట్



జియాగూడలో మండిలో విక్రయానికి తెచ్చిన మేకలు



బైక్‌ను పరిశీలిస్తున్న వ్యక్తి, కుటుంబసభ్యులు



మేకపోతును కొనుగోలు చేసి తీసుకెళ్తున్న వ్యక్తులు



గొర్రెలు, మేకపోతులను కొనుగోలు చేసేందుకు తరలివచ్చిన ప్రజలతో కిటకిటలాడిన జియాగూడ ప్రాంతం





నృత్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

నయనానందకరం

రవీంద్రభారతి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూచిపూడి నృత్యం ప్రదర్శించి ప్రేక్షకులను రంజింపజేశారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రవీంద్రభారతి వేదికగా జరిగిన సంగీత, నృత్యోత్సవం బుధవారంతో ముగిసింది. చివరి రోజు హైదరాబాద్ కు చెందిన ప్రముఖ నాట్య గురువు డాక్టర్ అరుణా భిక్షు శిష్య బృందం దేవీ దర్శనం కూచిపూడి నృత్యాంశాలను ప్రదర్శించింది. శివుడి పంచభూతాల స్వరూపం అని చాటుతూ సాగిన భో శంభో కీర్తనకు నర్తించి అలరించింది. దివంగత భిక్షు రాసిన శ్లోకంతో ప్రారంభమై విశేషంగా ఆసక్తికరంగా సాగింది. అంతకు ముందు సూర్యప్రకాష్, వడ్డి వరలక్ష్మి, శివశంకరరావు స్మారక సేవా సమితి కళాకారులు వీనులవిందుగా అమ్మవారిని స్తుతిస్తూ జానపద భక్తి సంగీతం సమర్పించి కరతాళ ధ్వనులు అందుకున్నారు. కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్ పర్సన్ ఆచార్య డాక్టర్ అలేఖ్య పుంజాల, నాట్య గురువు కళాకృష్ణ, సాంస్కృతి శాఖ మాజీ డైరెక్టర్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొని నృత్య కళాకారులను, గాయకులను సత్కరించి అభినందించారు.

వాటర్‌ఫ్రూఫింగ్ సంస్థను ప్రారంభించిన కేటీఆర్

అల్లాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ యూసూఫ్ నగర్‌లో నవయువకులు స్థాపించిన ఓ వాటర్ ప్రూఫింగ్ సంస్థను మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు బుధవారం ప్రారంభించారు. వారం క్రితం నిర్వాహకుడు ఇంరోజ్ తన ఎక్స్ అకౌంట్ ద్వారా ట్వీట్ చేస్తూ కేటీఆర్‌కు ట్యాగ్ చేశారు. స్పందించిన ఆయన బుధవారం స్వయంగా సంస్థకు చేరుకుని యువకులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. యువత ఉద్యోగం కోసం ప్రయత్నించే బదులు తామే మరొకరికి ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. తమ శక్తి సామర్థ్యాలను సద్వినియోగపర్చుకోవాలని, తద్వారా తమకే కాకుండా సమాజానికి కూడా మేలుచేసినవారవుతారని అభిప్రాయపడ్డారు. అనంతరం నిర్వాహకుడు ఇంరోజ్ మాట్లాడుతూ, 'డోన్ట్ బీ అ జాబ్ సీకర్, బీ అ జాబ్ క్రియేటర్ - ఉద్యోగాన్వేషకులు కాకండి, ఉద్యోగాల సృష్టికర్తలు కండి - అన్న సిద్ధాంతాన్ని నమ్మి, ఎనిమిది మంది యువకులతో కలిసి తాను వాటర్ ప్రూఫింగ్ సంస్థ ఆరు మాసాల క్రితం ప్రారంభించానన్నారు. అప్పుడు కార్యాలయం లేదని, ప్రస్తుతం ఆర్థిక పరిపుష్టికి చేరడంతో పూర్తిస్థాయిలో కార్యకలాపాల నిర్వహణకు తొలి కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ గౌసుద్దీన్, పలు కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.



స్వయం ఉపాధి పొందుతున్న యువకులతో కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సబీహ బేగం

సమాజ సేవలో పోలీసులు ముందుంటారు

● సీపీ వీసీ సజ్జనార్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కేవలం శాంతిభద్రతల పరిరక్షణే కాకుండా, మానవతా దృక్పథంతో ప్రజలకు సేవ చేయడంలో కూడా పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ తెలిపారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లోని కమిషనరేట్‌లో బుధవారం వికలాంగుల నెట్‌వర్క్, ఫ్రీడం అసోసియేషన్, ట్రిపుల్ ఆర్ ఫౌండేషన్, ఎస్‌ఏఎంసీ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న సీపీ దివ్యాంగులకు వీల్‌చైర్‌లు పంపిణీ చేశారు. సమాజంలోని నిస్సహాయులకు, ముఖ్యంగా దివ్యాంగులకు అండగా నిలవడం మనందరి బాధ్యత అన్నారు. దివ్యాంగులకు వీల్ చైర్‌లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ క్రైం తఫ్సీర్ ఇక్బాల్, డీసీపీ అపూర్వారావు, దివ్యాంగుల సంఘాల నాయకుడు ఎం. శ్రీనివాసులు, న్యాయవాది రాపోలు భాస్కర్, డాక్టర్ విజయభాస్కర్, టీవీ నటుడు లోహిత్‌కుమార్, పీడబ్ల్యూఏ ట్రస్ట్ సభ్యుడు చిదం శ్రీనివాస్, ఎస్‌ఏఎంసీ ట్రస్ట్ సభ్యులు సామ్రాజ్యలక్ష్మి, కిరణ్ పాల్గొన్నారు.



దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న హైదరాబాద్ సీపీ సజ్జనార్

భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య

● కల్లు తాగిన మైకంలో దారుణం

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య ఉదంతమిది. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ పెద్దకొత్తపల్లికి చెందిన దేవరపాగ బాలస్వామి(60), డి.దేవమ్మ(54) భార్యాభర్తలు. బతుకు దెరువు కోసం చాలా ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్ గుడిసెల్లో ఉంటున్నారు. దంపతులిద్దరూ ఉదయాన్నే కూలీ పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి వస్తూ కాంపౌండ్‌లో కల్లు తాగేవారు. తాగిన మైకంలో ఇద్దరూ అరుస్తూ గొడవ పడుతుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి కల్లు తాగిన దంపతులిద్దరూ గొడవపడ్డారు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో తీవ్ర ఆవేశానికి గురైన దేవమ్మ ఇంట్లోని పెద్ద సుత్తితో భర్త బాలస్వామి తలపై గట్టిగా మోదింది. తీవ్రంగా గాయపడిన బాలస్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. ఇంత జరిగినా చుట్టుపక్కల వాళ్లు రోజూ జరిగే తంతే అనుకొని లైట్‌గా తీసుకున్నారు. దేవమ్మ స్వయంగా బయటకు వచ్చి చెప్పే వరకు విషయం ఎవరికీ తెలియలేదు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న బాలస్వామిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బోరబండ పోలీసులు బాలస్వామి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా, మృతుడు బాలస్వామి భార్య దేవమ్మను తరచూ వేధించేవాడని, రక్తం కారేలా కొట్టేవాడని, జుట్టు పట్టి బలవంతంగా బయటకు ఈడ్చుకు వచ్చేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో మంత్రి వివేక్ పాల్గొన్న కార్యక్రమంలో కల్లు తాగిన మత్తులో ఉన్న దేవమ్మ డ్యాన్స్ కూడా చేసిందని బస్తీవాసులు తెలిపారు. కుమారుడు డి.వెంకటేష్ ఫిర్యాదు మేరకు బోరబండ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బీసీలకు మరింత ప్రాధాన్యత

మాజీ ఎంపీ వి. హనుమంతరావు

హైదరాబాద్, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): రానున్న కాలంలో బీసీలకు మరింత ప్రాధాన్యత లభించనుందని, స్థానిక ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఎన్నికలకు ముందుగానే 4500 కిమీ పాదయాత్ర చేసి రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాల సమస్యలు స్వయంగా తెలుసుకున్నారని చెప్పారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుల, జనగణన చేసి బీసీలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కామారెడ్డిలో బహిరంగ సభలో 42% బీసీలకు రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ చెప్పిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో దాన్ని అమలు చేస్తున్నారన్నారు. బీసీలకు అవకాశాలు దక్కకుండా కొంత మంది నేతలు పిటీషన్‌లు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. అయినప్పటికీ మంత్రి పొన్నం, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌లు బీసీల కోసం ప్రత్యేక కార్యాచరణకు కృషి చేస్తున్నారన్నారు.

చైనా మాంజా విక్రేతల అరెస్టు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చైనామాంజా విక్రయిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ సిబ్బంది అరెస్టు చేశారు. వారి నుంచి లక్షల విలువైన నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. మంగళ్‌హాట్‌కు చెందిన సుమిత్ సింగ్ (31), రాజేష్‌సింగ్ (52)లు మంగళ్‌హాట్ ప్రాంతంలో పతంగులు, మాంజా విక్రయ దుకాణం నిర్వహిస్తున్నారు. వీరు నిషేధిత చైనా మాంజాను సేకరించి, విక్రయిస్తున్నారు. ఈ దందాపై పక్కా సమాచారం అందుకున్న ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, మంగళ్‌హాట్ పోలీసులు కలిసి వీరి దుకాణంపై దాడి చేశారు. రూ.7.20 లక్షల విలువైన చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. వారిపై గతంలోనూ చైనా మాంజా అమ్మినట్లు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు.



ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

67 మద్యం సీసాల స్వాధీనం

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎక్సైజ్ పోలీసుల తనిఖీల్లో 67 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం శంషాబాద్‌లో ప్రాంతంలో నిర్వహించిన తనిఖీల్లో గోవా, హర్యానా, ఢిల్లీ ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. తనిఖీల్లో సీఎస్‌టీ ఎఫ్‌టీంకు సంబంధించి అంజిరెడ్డి, సీఐ వెంకటేశ్వర్లు, మరోవైపు బీ టీమ్ నుంచి సీఐలు బిక్షారెడ్డి, నాగరాజులు పాల్గొన్నారు.



నిందితుడితో పాటు స్వాధీనం చేసుకున్న బాణసంచా

బాణసంచా పట్టివేత

● ఒకరి అరెస్టు, రూ. 6 లక్షల విలువైన క్రాకర్స్ స్వాధీనం

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గోదాంలో అక్రమంగా నిల్వ చేసిన బాణసంచా పట్టుకున్నారు. ఒకరిని సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, అఫ్జల్‌గంజ్ పోలీసులు కలిసి అరెస్టు చేశారు. లక్షల విలువైన క్రాకర్స్ స్వాధీనం చేసుకున్నారు. బేగంబజార్‌కు చెందిన మహిపాల్ సింగ్ (23) డీఆర్ కాంప్లెక్స్‌లో గోదాం నిర్వహిస్తున్నాడు. అతడు అక్రమంగా బాణసంచా నిల్వ చేశాడు. ఈ దందాపై పక్కా సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి గోదాంపై దాడులు చేశారు. నిల్వ చేసిన రూ. 6 లక్షల విలువైన బాణసంచాను స్వాధీనం చేసుకున్నారు. అతడిని అరెస్టు చేశారు.

రావణ దహనం వైభవంగా నిర్వహిస్తాం

● మంత్రి వివేక్ వెంకటస్వామి

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కొన్ని దశాబ్దాలుగా జరుగుతున్నట్లే బోరబండ బస్టాపు వద్ద ఈసారి కూడా రావణ దహనం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. బోరబండ సైట్-1 కాలనీ షహీద్ తుర్రెబాజ్ ఖాన్ సామాజిక భవనంలో కార్పొరేటర్ ఎం.డి.బాబా ఫసి యుద్దీన్ ఆధ్వర్యంలో దసరా వేడుకలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మోసాల పోస్టర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు ముద్వా విజయ్ బాబు, బండ్రు శోభారాణి, మల్‌రెడ్డి రాంరెడ్డి పాల్గొన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు



శ్రీశ్రీశ్రీ కనకదుర్గ ఎల్లమ్మ, పోచమ్మ దేవస్థానం

హాఫీజ్‌పేట గ్రామం, శేరిలింగంపల్లి మండలం - తెలంగాణ

దేవాలయ కమిటీ మరియు గ్రామ ప్రజల ఆశీస్సులతో

15వ శరన్నవరాత్రి ఉత్సవాలు - 2025

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి

తేది. 22-09-2025 సోమవారం నుండి 02-10-2025 గురువారం వరకు



భక్తులందరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని మనవి.

తేది. 02-10-2025 గురువారం ఉ॥ 08.30 ని॥లకు

మహాపూర్ణాహుతి



నిమ్మల
శ్రీమతి, శ్రీ నిమ్మల సింధూ,
ధాత్రి నాథ్ గౌడ్ గారు

ఇట్లు: ఆలయ ధర్మకర్త
కీ॥శే॥ నిమ్మల మనోహర్ గౌడ్
శ్రీమతి సుభద్ర దేవి

ఆలయ చైర్మన్ :
శ్రీమతి, శ్రీ నిమ్మల రజిత,
సాయికృష్ణ గౌడ్ గారు



ఆంధ్రజ్యోతి దినపత్రికకు
23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి నియోజక వర్గ ప్రజలకు

విజయదశమి శుభాకాంక్షలు



ఆంధ్రజ్యోతికి 23వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పన్నులు సకాలంలో చెల్లించండి. పట్టణ అభివృద్ధికి సహకరించండి.

పరిసరాల పరిశుభ్రతను కాపాడుదాం - పచ్చదనాన్ని పెంచుదాం.

తడి -పొడి చెత్తను విడదీద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం.

అధికారిక అనుమతులతోనే ఇళ్ల నిర్మాణం చేసుకుందాం. నగరాన్ని నందనవనంగా మార్చుకుందాం



శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, దసరా, దీపావళి శుభాకాంక్షలు

శ్రీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
చేవెళ్ళ
పార్లమెంట్ సభ్యులు

శ్రీ ఆరెకాపూడి గాంధీ
రాష్ట్ర పిఏసి చైర్మన్
శేరిలింగంపల్లి ఎమ్మెల్యే

హేమంత్ బోర్ఖడే
జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి
జిహెచ్ఎంసి

శ్రీమతి వి. ప్రశాంతి
ఉప కమిషనర్
శేరిలింగంపల్లి సర్కిల్

వెంకట రమణ
ఏసిపి
శేరిలింగంపల్లి సర్కిల్

జిహెచ్ఎంసి పట్టణ ప్రజా ప్రణాళిక విభాగం శేరిలింగంపల్లి సర్కిల్



వయోవృద్ధులను ప్రేమగా చూడాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద్

● ఎమ్మెల్యే వివేకానంద్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): అనుభవం అనేది పుస్తకాల్లో దొరకదని వృద్ధుల సాన్నిహిత్యంలో లభిస్తుందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా జీడిమెట్ల డివిజన్‌లోని ప్రసూననగర్ కమ్యూనిటీ హాల్లో, కుత్బుల్లాపూర్ గ్రామంలోని సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. వయోవృద్ధుల నేటి యువతీ యువకులు వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఇంట్లోని వయో వృద్ధులను భారంగా భావించకుండా వారితో ప్రేమగా ఉన్నట్లైతే జీవితంలో ఆటు పోట్లను ఎలా ఎదుర్కోవాలో వారి నుంచి తెలుసుకొని బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు ఎస్.నర్సింహారెడ్డి, బల్వంత్‌రెడ్డి, ఆర్ మురళి, సుబ్బారావు, సాగర్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

'సీతా స్వయం వరం' నాటక ప్రదర్శన

హైటెక్ సిటీ, అక్టోబరు 1(ఆంధ్రజ్యోతి): మాదాపూర్ ఖానాపేట్‌లోని కోహినూర్ బై ఆరో రియాల్టీ ప్రాంగణంలో గోడి సతీష్‌రెడ్డి, విజేతరెడ్డి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం ముగిశాయి. ఇందులో భాగంగా 'సీతా స్వయం వరం' నాటకాన్ని ప్రదర్శించారు. సంప్రదాయ వేషధారణలో పిల్లలు అలరించారు.




పరిశ్రమలో పూజలు నిర్వహించిన స్వామిగౌడ్

పారిశ్రామికవాడలో ఘనంగా ఆయుధ పూజ

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్, రంగారెడ్డినగర్ పారిశ్రామికవాడలోని పరిశ్రమల్లో బుధవారం ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. పరిశ్రమలోని యంత్రాలకు యజమానులు, కార్మికులు పూజలు చేశారు. గాంధీనగర్‌లోని ఐలా అసోసియేషన్ అధ్యక్షుడు స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీంద్ర రావు, సభ్యులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై పర్యవేక్షణ మెరుగుపడాలి

● జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): క్షేత్రస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు ప్రభావవంతంగా జరిగేలా పర్యవేక్షణను బలోపేతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో పారిశుధ్య కార్యక్రమాల అమలుపై కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, ఏసీ శానిటేషన్ రఘుప్రసాద్‌లతో సమీక్ష నిర్వహించారు. ప్రైమరీ కలెక్షన్‌లో ఉన్న లోటుపాట్లు, జీవీపీ క్లియరెన్స్, అదనపు బిన్ల ఏర్పాటు, చెత్త సేకరణలో ఉన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో శానిటేషన్ కార్యక్రమాలు ప్రభావవంతంగా చేపట్టేందుకు అధికారులు పర్యవేక్షణ పెంచాలన్నారు. చెత్త సేకరణ వాహనాలపై పర్యవేక్షణ ఉండాలని, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చేసిన పనులను పరిశీలించి, ప్రతిపాదిత నిర్మాణాత్మక పరిష్కారాలను కమిషన్ సమీక్షించారు. నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత మెరుగుపడాలని, జవాబుదారీతనం, సమయానుకూల చర్యలు, పర్యవేక్షణ పెంచాలని అధికారులను ఆదేశించారు.






భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య

బోరబండ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తాగిన మైకంలో భర్తను సుత్తితో కొట్టి చంపిన భార్య ఉదంతమిది. బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్ గాంధీనగర్‌లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా కొల్లాపూర్ పెద్దకొత్తపల్లికి చెందిన దేవరపాగ బాలస్వామి(60), డి.దేవమ్మ(54) భార్యాభర్తలు. బతుకు దెరువు కోసం చాలా ఏళ్ల క్రితం నగరానికి వచ్చి ఎస్పీఆర్ హిల్స్ రాజీవ్‌గాంధీనగర్ గుడిసెల్లో ఉంటున్నారు. దంపతులిద్దరూ ఉదయాన్నే కూలీ పనికి వెళ్లి, సాయంత్రం ఇంటికి వస్తూ కాంపౌండ్‌లో కల్లు తాగేవారు. తాగిన మైకంలో ఇద్దరూ అరుస్తూ గొడవ పడుతుంటారు. ఈ క్రమంలోనే మంగళవారం రాత్రి కల్లు తాగిన దంపతులిద్దరూ గొడవపడ్డారు. ఇద్దరి మధ్య మాటామాట పెరగడంతో తీవ్ర ఆవేశానికి గురైన దేవమ్మ ఇంట్లోని పెద్ద సుత్తితో భర్త బాలస్వామి తలపై గట్టిగా మోదింది. తీవ్రంగా గాయపడిన బాలస్వామి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంత జరిగినా చుట్టుపక్కల వాళ్లు రోజూ జరిగే తంతే అనుకొని లైట్‌గా తీసుకున్నారు. దేవమ్మ స్వయంగా బయటకు వచ్చి చెప్పే వరకు విషయం ఎవరికీ తెలియలేదు. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు రక్తపు మడుగులో పడి ఉన్న బాలస్వామిని సమీపంలోని ఆస్పత్రికి తరలించగా అప్పటికి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు బాలస్వామి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు బాలస్వామి భార్య దేవమ్మను తరచూ వేధించేవాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో కుటుంబసభ్యులు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం రాజీవ్‌గాంధీనగర్ బస్తీలో మంత్రి వివేక్ పాల్గొన్న కార్యక్రమంలో కల్లు తాగిన మత్తులో ఉన్న దేవమ్మ డ్యాన్స్ కూడా చేసిందని బస్తీవాసులు తెలిపారు. కుమారుడు డి.వెంకటేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.





దసరా శుభాకాంక్షలు



మియాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): చెడుపై విజయానికి ప్రతీకగా దసరా పర్వదినం జరుపుకుంటామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెపూడి గాంధీ అన్నారు. దసరా సందర్భంగా శేరిలింగంపల్లి ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తిశ్రద్ధలతో, కుటుంబ సభ్యులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా పండుగ చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.



అంబీర్ చెరువు వద్ద సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

హైదర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ అంబీర్ చెరువు వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఆడపడుచులు పూలనే దేవతలుగా ఆరాధించడం మన సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న నగర కమిషనర్ సజ్జనార్

ఉద్యోగ విరమణ సన్మానం

గచ్చిబౌలి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కొండాపూర్‌లోని 8వ బెటాలియన్‌లో ఎం.సత్యనారాయణ ఉద్యగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వి.సి.సజ్జనార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ దంపతులతో పాటు ఉద్యోగ విరమణ చేసిన దశరథ్, కోటేశ్వరరావును సత్కరించారు. అనంతరం సజ్జనార్ మాట్లాడుతూ.. తన దగ్గర పనిచేసి సేవలు అందించిన సత్యానారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఉద్యోగి జీవితంలో ఉద్యోగ విరమణ తప్పనిసరి అన్నారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నాగభూషణం, కేవీ రవిచంద్ర, రాంబాబు, సత్యనారాయణ, రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం గోపిరెడ్డి, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మార్కెట్‌లో దసరా కొనుగోళ్ల సందడి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా సామగ్రి కోసం బుధవారం మార్కెట్‌లో జనం బారులుతీరారు. జేఎన్‌టీయూ, ఎమ్మార్వో కార్యాలయం, టెంపుల్ బస్టాపు, ఆరోపేజీలలో పూలు, గుమ్మడికాయలు, ఇతర పూజా సామగ్రి కొనుగోలు కోసం వచ్చిన ప్రజలతో ఆ ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 17, వంకాయ 28, బెండకాయ 35, పచ్చి మిర్చి 28, బజ్జి మిర్చి 40, కాకరకాయ 32, బీరకాయ 45, క్యాబేజీ 21, బీన్స్ 55, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండకాయ 40, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 33, క్యాప్సికం 55, ఆలుగడ్డ 23, కీర 28, దోసకాయ 18, సొరకాయ 25, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 16, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 10-12, పచ్చిబఠాణీ 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 85, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 40, ఆ కాకరకాయ 90. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బతుకమ్మ సందడి



గచ్చిబౌలి టెలికానగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

- గచ్చిబౌలి, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి)



చింతల్‌లో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

ట్రాఫిక్ వలయంలో చింతల్ రోడ్డు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ చింతల్ ప్రధాన రహదారిలో నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 10 గంటల వరకు ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే పద్మ వ్యూహంలో చిక్కు కోవాల్సిందే. ప్రధానంగా చింతల్ బస్టాప్, గణేష్‌నగర్, చంద్రానగర్ తదితర ప్రాంతాల్లో నిత్యం ఇదే పరిస్థితి. ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

జగమేలు తల్లికి ఘన పూజలు

వైభంగా కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు ● మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గమ్మ



గచ్చిబౌలి జీపీఆర్‌వి క్వార్టర్స్‌లోని రాజరాజేశ్వరి ఆలయంలో మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

హైదర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్రనగర్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీదేవి పీఠం రేణుక దేవి ఆలయంలో బుధవారం అమ్మవారు మహిసాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాష్టమి సందర్భంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ శిల్ప బృందావనంలో ఏర్పాటు చేసిన మండపంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పూజలు చేశారు. వివేకానందనగర్ డివిజన్ సుమిత్రనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహలి, పూర్ణాహుతి, కలశోద్వాసన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజల్లో కార్పొరేటర్ మాధవరం రోజాదేవి పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



ఆల్విన్‌కాలనీ డివిజన్ రాఘవేంద్రకాలనీలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు వెంకటేశ్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు



ఆల్విన్‌కాలనీ డివిజన్ శిల్పా బృందావనంలో అమ్మవారికి పూజలు చేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



వివేకానందనగర్ సుమిత్రనగర్‌లోని కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



మూసాపేట్ ఆంజనేయనగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ శిరీష బాబురావు



దసరా పండుగను పురస్కరించుకొని డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు గౌతంగౌడ్ మహిళా గ్రూప్ ఆర్పీలకు చీరలు పంపిణీ చేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.



కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ బాస్కెట్ బాల్ గ్రౌండ్‌లో అమ్మవారి మండపం వద్ద పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం

గోపన్‌పల్లిలో..

రాయదుర్గం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి గోపన్‌పల్లి జర్నలిస్ట్‌కాలనీలో బుధవారం దేవీనవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. విజయదుర్గ అవతారంలో సాక్షాత్కరించిన అమ్మవారిని దర్శించుకుని భక్తులు అన్నప్రసాదాలను స్వీకరించారు. మహర్ నవమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు. ఈ హోమానికి వెనుకబడిన కమిషన్ అధ్యక్షుడు జి.నిరంజన్, ఎంబీసీ ఛైర్మన్ జైపాల్, బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్ తదితరులు హాజరయ్యారు. ఉత్సవ నిర్వాహకులు ఉమా కైలాష్, శిరీష రెడ్డి, పద్మారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



జర్నలిస్టు కాలనీలో ఉత్సవాల్లో పాల్గొన్న జి.నిరంజన్, ఎంబీసీ చైర్మన్ జైపాల్, బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్

దుర్గం చెరువు అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

● జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): దుర్గం చెరువును తెలంగాణలోని ఒక ప్రధాన పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడానికి చేపట్టిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులు, ఎస్‌ఎన్‌డీపీ, లేక్స్ విభాగాలతో రహేజా ఐటీ పార్క్ (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులకు సూచించారు. బుధవారం దుర్గం చెరువును పరిశీలించి, చెరువు ప్రొటెక్షన్ పనులతో పాటు ప్రతిపాదిత అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో పరిసర కాలనీలు, ముంపు బారిన పడకుండా ఉండేందుకు చెరువు నీటి మట్టాన్ని ఎఫ్‌టీఎస్ కంటే తక్కువగా ఉంచాలని లేక్స్ విభాగానికి ఆదేశాలిచ్చారు. కమిషనర్ ప్రోత్సాహంతో రహేజా ఐటీపార్క్ సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) పథకం కింద దుర్గం చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు నిధులు సమకూర్చడానికి ముందుకొచ్చింది. రెండేళ్ల పాటు చెరువును సంరక్షించడానికి ఆ సంస్థ బాధ్యత తీసుకుంది. ఇందులో భాగంగా చెరువు చుట్టూ కంచె ఏర్పాట్లు, నిరంతర శుభ్రపరిచే చర్యలు, నీటి మొక్కలు, తేలియాడే వ్యర్థాలను తొలగించడం, అలాగే వాకింగ్ ట్రాక్, సైక్లింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం ఏర్పాటుతో ప్రజలకు సౌకర్యాలు కల్పించనున్నారు. రహేజా ప్రతినిధులను పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు. అలాగే ఎస్‌ఎన్‌డీపీ, లేక్స్ విభాగాలను కూడా లేక్ ప్రొటెక్షన్, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో హెచ్‌ఎండబ్ల్యూ, ఎస్.ఎస్.బి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్‌రావు తదితరులు పాల్గొన్నారు.



దుర్గం చెరువు వద్ద అధికారులతో మాట్లాడుతున్న జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అధికారులు

టీజీపీసీబీలో జేసీఈఎస్ ఉద్యోగ విరమణ



నాగేశ్వర్‌రావును సత్కరిస్తున్న టీజీపీసీబీ ఉన్నతాధికారులు, ఉద్యోగులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలిలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ సైంటిస్ట్(జేసీఈఎస్)గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన డి.నాగేశ్వర్‌రావును ఉన్నతాధికారులు, ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం పీసీబీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సభ్య కార్యదర్శి జి.రవి మాట్లాడుతూ జేసీఈఎస్‌గా నాగేశ్వర్‌రావు అందించిన సేవలను ప్రశంసించారు. భావి జీవితం మరింత సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ మండలిలో 35 సంవత్సరాల పాటు పనిచేసే అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘమైన ఉద్యోగ జీవితంలో తనకు సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ బి.రఘు, పర్యావరణ శాస్త్రవేత్త ప్రసన్నకుమార్, ఇతర విభాగాల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎంకు అరుదైన గౌరవం



ఢిల్లీలో సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్‌కుమార్ నుంచి సర్టిఫికెట్ అందుకొంటున్న తబిత

షాపూర్‌నగర్, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మెట్‌కానీగూడ ప్రాథమిక ప్రైమరీ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న నేలపూడి తబిత ను అరుదైన అవకాశం వరించింది. ఢిల్లీలో జరిగిన సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్‌కు మేడ్చల్ జిల్లా నుంచి తబిత హాజరయ్యారు. తెలంగాణ నుంచి 9మంది ఉపాధ్యాయులు సీసీఆర్టీకి ఎంపిక కాగా, సెప్టెంబర్ 10 నుంచి 24 వరకు 15రోజులపాటు శిక్షణ పొందారు. శిక్షణ అనంతరం సీసీఆర్టీ డైరెక్టర్ రాజీవ్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈసందర్భంగా పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో తబిత మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎంపికలో మేడ్చల్ జిల్లా నుంచి తాను ఎంపిక కావడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యావిధానంలో పరిశోధనలు మార్పుల ప్రాముఖ్యతపై వివరించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన తబితకి సీసీఆర్టీ చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకోవడం హర్షణీయం అన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి, పలువురు ఉపాధ్యాయులు పబితను అభినందించారు.

'పేదల ఇళ్లు కూల్చడం దారుణం'

గాజులరామారం, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం ప్రాంతంలోని గాలి పోచమ్మ బస్తీ బాలయ్యనగర్‌లో హైడ్రా అధికారులు ఇళ్లను కూల్చివేయ డం గర్హనీయమని మానవ హక్కుల వేదిక, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు డిమాండ్ చేశారు. హైడ్రా అధికారులు కూల్చి వేసిన ఇళ్లను బుధవారం వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని ఏపీ ఎస్ ఎఫ్‌సీ స్థలంలో పేదలు ఇళ్లు నిర్మించారన్న కారణంగా హైడ్రా అధికారులు కూల్చివేయడాన్ని దళిత బహుజన ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ప్ర భుత్వ భూముల పరిరక్షణ ముఖ్యమైనప్పటికీ ఇళ్లు లేని పేదలకు ఆవాసం కల్పించకుండా కూల్చివేయడం ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. హైడ్రా వల్ల ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు తక్షణమే నష్ట పరిహారం చెల్లించి, వారికి అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్‌ఎఫ్ సిటీ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంజీవ్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, హెచ్‌ఆర్‌ఎఫ్‌సిటీ యూనియన్ కార్యదర్శి రోహిత్ పాల్గొన్నారు.



దసరా ఉత్సవాల్లో భాగంగా కేపీహెచ్‌బీలోని లులు మాల్‌లో నిర్వహించిన దాండియా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 1 (ఆంధ్రజ్యోతి)